

సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 07 సెప్టెంబర్ 2022 బుధవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 207



## ఒరేయ్ కొడాలి...
# సిగ్గుందా ఎదవా నీకు!



- లారీక్లీనర్‌గా ఉన్న నిన్ను తీసుకొచ్చి... తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా చేసింది!
- నీకోసం కాళ్లరిగేలా ఇంటింటికీ తిరిగాం
- తెలుగు మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా?
- గుడివాడలో నిప్పులు చెరిగిన మహిళానేతలు
- కొడాలి ఇంటి ముట్టడికి యత్నం.. అరెస్టు
- ఆటోల్లో కుక్కి స్టేషనుకు తరలించిన పోలీసులు

4

## కఠిన శిక్షలతోనే మహిళలపై నేరాల అదుపు

- ఇంట్లో ఉన్నా రాష్ట్రంలో ఆడపిల్లలకు రక్షణలేదు
- ఉన్మాదుల చర్యలకు ప్రభుత్వ అలసత్వమే కారణం
- తప్పుడు కేసులపై ఉన్న శ్రద్ధ శాంతిభద్రతలపై లేదు
- నెల్లూరు బాలిక ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి



4




## అధైర్య పడొద్దు... అండగా ఉంటాం!

గాంధీకి లోకేష్ భరోసా

జాతీయం

## ప్రధాని పదవిపై ఆశలేదు



6

అంతర్జాతీయం

రష్యన్ సైనికులను

## ఉక్రెయిన్ హ్యాకర్ల హనీ ట్రాప్!



7

జగన్‌రెడ్డి పాలనలో..

## పేట్రేగిపోతున్న ఉన్మాదులు

- నెల్లూరు జిల్లాలో చిన్నారి గొంతు కోయడం ఉన్మాద చర్యలకు పరాకాష్ట
- ప్రతి రోజూ రాష్ట్రంలో 49 అఘాయిత్యాలు
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చెంగల్రాయుడు



8

అవినీతి పాలకుల గుండెల్లో సింహస్వప్నం



సమకాలీన రాజకీయాలపై అవగాహన, విశ్లేషణాత్మక దృష్టి కలిగిన యువతీ, యువకులకు టీడీపీ నాలెడ్జ్ సెంటర్, చైతన్యరథం ఆహ్వానం పలుకుతోంది.

**WANTED**

1. ఎనలిస్టులు 2. కంటెంట్ రైటర్స్

మీ వివరాలను ఈ క్రింద ఇవ్వబడిన మెయిల్‌కు బయోడేటాను పంపగలరు.

ఈ-మెయిల్ :
tdpchaitanyaratham@gmail.com

# మహాపురుషుడి మైలురాళ్లు



## బహుళార్థ సాధక ప్రాజెక్ట్ శ్రీశైలం

జలవిద్యుత్ కోసం నిర్మాణమైన
శ్రీశైలం ప్రాజెక్ట్‌కు కుడి కాలువ,
ఎడమ కాలువ నిర్మించి
రైతాంగానికి సాగు నీటిని
అందించిన రైతు బిడ్డ
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్


## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ

### ఆదర్శ వ్యవసాయ క్షేత్రాలు

కుప్పంలో వ్యవసాయ అభివృద్ధి, మార్కెటింగ్
సౌకర్యాల కల్పన కోసం 27 ఆదర్శ వ్యవసాయ
క్షేత్రాలను సొసైటీలుగా
నమోదు చేయించారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్



## కుక్క కాటు Vs చెప్పు దెబ్బ

# వెన్నుపోటు Vs గొడ్డలి వేటు

1. ఎన్‌టిఆర్‌కు వెన్నుపోటు పొడిచిన లపాకిని నెత్తిన పెట్టుకొన్న జగన్‌రెడ్డే నిజమైన వెన్ను పోటుదారు.
2. ఎన్‌టిఆర్ ప్రభుత్వాన్ని రాంలాల్ ద్వారా కూల్చడంలో ప్రధాన పాత్ర పోషించింది జగన్‌రెడ్డి తండ్రి గారేనేది జగమెరిగిన సత్యమే -ఎన్‌టిఆర్ పట్ల వీరిది మొసలి కన్నీరు మాత్రమే.
3. లక్ష కోట్ల సంపాదనకు ఉపయోగపడ్డ కాంగ్రెస్‌కు వెన్ను పోటు, ఎదురుపోటు, ప్రక్క పోటు పొడిచింది జగన్‌రెడ్డిగారే.
4. ఉద్యోగం ఇచ్చిన యజమాని జంకా వెంకట నరసయ్య(బి.సి)ను చంపి ఆయన బెరైటీస్ ఫ్యాక్టరీని కబ్జాచేసిన వైఎస్ రాజారెడ్డి అడుగు జాడల్లో హత్యా రాజకీయాలు నడుపుతున్న జగన్‌రెడ్డిగారే ప్రజాస్వామ్య వెన్నుపోటుదారు కాదా?
5. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఓట్ల ద్వారా అధికారానికి వచ్చి వారి సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్ళించి, వాళ్లను హత్యలు చేయిస్తున్న జగన్‌రెడ్డి గ్యాంగే నిజమైన వెన్నుపోటుదారులు.

1. బాబాయిని గొడ్డలి వేటుతో క్రూరంగా హత్య చేసి పిన్నమ్మ తాళి తెంచిన కిరాతకుల్ని వెనకేసుక రావడం ఎదురుపోటు కాదా?
2. ఆస్తిలో సమానవాటా ఇవ్వాలని ఎన్‌టిఆర్ తెచ్చిన చట్టానికి తూట్లు పొడిచే విధంగా సొంత చెల్లికే నామం పెట్టడం ప్రక్కపోటు కాదా?
3. మద్య నిషేధంపై మాట తప్పి, మడమతిప్పి నాశి రకం మద్యం పోస్తూ మహిళల మాంగల్యాలు తెంచడం వెన్నుపోటు కాదా?
4. తల్లినే గెంటి వేయడమంటే మహిళలకు వెన్నుపోటు పొడవడం కాదా? రాజెట్లో ప్రజలట్లా అన్న సామెతలాగా జగన్‌రెడ్డి ప్రభావం ప్రజలపై పడితే రేపు ఏ తల్లికైనా రక్షణ ఉంటుం దా? ఏ చెల్లికైనా తండ్రి ఆస్తిలో సమాన హక్కు వుంటుందా? ఇది వెన్నుపోటు, ప్రక్కపోటు, ఎదురు పోటు కాదా?
5. లపాకి నుండి పార్టీని, కుటుంబాన్ని కాపాడు కోవాలని ఎన్‌టిఆర్ బిడ్డలందరూ, పార్టీ యావత్తు తీసుకొన్న నిర్ణయాన్ని చంద్రబాబుకు ఆపాదించి పాచిపాట పదేపదే పాడడం కుట్రకాదా? వారి వెన్నుపోట్లను కప్పి పెట్టుకొనే ముందరి కాళ్ళకు బంధం కాదా? ఎన్‌టిఆర్ ఆశయాల్ని తూచా తప్పక అమలు చేస్తున్నది చంద్రన్న మాత్రమే.

## పాదయాత్ర హామీ ఏమైంది జగన్ మోసపు రెడ్డి?

85

95% హామీల అమలు అంటే ఇదేనా?

తేది : 21-12-2018
స్థలం : శ్రీకాకుళం జిల్లా, టెక్కలి
హామీ : చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తా



సహకార రంగంలోని చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తామని భరోసా

నేడు

చెరకు రైతులకు ఇవ్వాల్సిన బకాయిలు కూడా ఇవ్వలేదు. ఉన్న ఫ్యాక్టరీలకు ప్రోత్సాహం లేక మూతపడుతున్నాయి.

## మాట తప్పి మడమ తిప్పిన జగన్‌రెడ్డి

# ఒరేయ్ కొడాలి... సిగ్గుందా ఎదవా నీకు!

- లారీక్లీనర్‌గా ఉన్న నిన్ను తీసుకొచ్చి... తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా చేసింది!
- నీకోసం కాళ్లరిగిగేలా ఇంటింటికీ తిరిగాం
- తెలుగు మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా?
- గుడివాడలలో నిప్పులు చెరిగిన మహిళానేతలు
- కొడాలి ఇంటి ముట్టడికి యత్నం... అరెస్టు
- ఆటోల్లో కుక్కి స్టేషన్లకు తరలించిన పోలీసులు



గుడివాడ: " నీ కోసం తెలుగుదేశంలో అనేకసార్లు పాదయాత్ర చేశాం... ఇంటింటికీ కాళ్లరిగేలా తిరిగాం... సిగ్గుందా కొడాలి నాని నీకు... తెలుగు మహిళలను లం... అని సంబోధిస్తావా... అంటే అర్థం ఏమిటి? సిగ్గుందా కొడాలి నాని నీకు.... సిగ్గుందా ఎదవా... లారీక్లీనర్‌గా ఉన్న నిన్ను తీసుకొచ్చి చంద్రబాబు ఎమ్మెల్యేగా గెలిపిస్తే నీకోసం పనిచేసిన మహిళలను అవమానిస్తావా..., క్షమాపణలు చెప్పకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తాం" తెలుగు మహిళలపై మానవ మృగం కొడాలి నాని చేసిన అనుచితవ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహోద్రులైన తెలుగుమహిళలు మంగళవారం గుడివాడలోని కొడాలి ఇంటిని ముట్టడించారు. గుడివాడలోని టీడీపీ ఆఫీస్ నుంచి ర్యాలీగా బయల్దేరిన తెలుగు మహిళలను కొడాలి నాని ఇంటి సమీపంలో పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా తెలుగు మహిళలు, పోలీసుల నడుమ వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. తెలుగు మహిళలను పోలీసులు ఈడ్చికెళ్లి ఆటోల్లో కుక్కి గుడివాడ రూరల్, పెదపారుపూడి పోలీస్ స్టేషన్లకు తరలించారు. మహిళలను కించపరిచిన కొడాలి నాని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలుగు మహిళల అరెస్టుకు నిరసనగా వన్ టౌన్ పీఎస్ ముందు నియోజకవర్గ ఇన్‌ఛార్జి రావి వెంకటేశ్వరరావు కార్యకర్తలతో కలిసివెళ్లి ధర్నా చేశారు.








# కఠిన శిక్షలతోనే మహిళలపై నేరాల అదుపు

- ఇంట్లో ఉన్నా రాష్ట్రంలో ఆడపిల్లలకు రక్షణలేదు
- ఉన్మాదుల చర్యలకు ప్రభుత్వ అలసత్వమే కారణం
- తప్పుడు కేసులపై ఉన్న శ్రద్ధ శాంతిభద్రతలపై లేదు
- నెల్లూరు బాలిక ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి



అమరావతి: నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న 14ఏళ్ల బాలికపై ఒక దుర్మార్గుడు అత్యాచారానికి ప్రయత్నించి...ఆమె ప్రతిఘటించటంతో నోట్లో, ముఖం మీద యాసిడ్ పోసి.. ఆపై గొంతు కోసిన ఘటనపై తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇంట్లో ఉన్నా ఏపీలో ఆడపిల్లల మాన, ప్రాణాలకు రక్షణ లేదని ఇంకోసారి రుజువైంది. అత్యాచార ఘటనల్లో నిందితులకు కఠిన శిక్షలు అమలుచేస్తే ఇటువంటి నేరాలు పునరావృతం కావు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఏపీలో నేరాల రేటు పెరిగిందని జాతీయ గణాంకాలు మొన్ననే చెప్పాయి. ప్రభుత్వం కానీ, పోలీసులు కానీ నేరాల నియంత్రణకు చిత్తశుద్ధితో పని చేయక పోవడంతో నేరగాళ్ళ విచ్చలవిడితనం పెరిగిపోయింది. నేరం చేసిన వైసీపీ రౌడీలను వెనకేసుకు రావడం, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన ప్రతి ఒక్కరి పైనా అక్రమకేసులు పెట్టడంలో ఉన్న శ్రద్ధ శాంతి భద్రతలు కాపాడటంలో ఎందుకు లేదు? బాలికపై హత్యాచారానికి ఒడిగట్టిన నిందితుడికి కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. బాలికకు మెరుగైన వైద్యం అందించాలి. బాలిక కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలబడాలని చంద్రబాబునాయుడు ప్రభుత్వాన్ని విజ్ఞప్తిచేశారు.

# ఎపి గట్టెక్కాలంటే చంద్రబాబు సీఎం కావాల్సిందే!



## బే ఏరియా లో మాజీ మంత్రి దేవినేని ఉమ పర్యటన

బే ఏరియా(యుఎస్ఏ): ఆంధ్రప్రదేశ్‌ని ప్రస్తుత క్లిష్టపరిస్థితుల నుంచి గట్టెక్కించే సామర్థ్యం చంద్రబాబుకే ఉందని మాజీమంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్ర మేలు కోసం వచ్చే ఎన్నికల్లో ప్రవాసాంధ్రులు కూడా టీడీపీ విజయానికి సహకరించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అనైతికచర్యలకు పాల్పడుతున్న ప్రజాప్రతినిధులను ప్రోత్సహిస్తూ ల్యాండ్, శాండ్, వైన్, మైనింగ్ మాఫియా గ్యాంగులను కాపాడే ప్రయత్నంలో ఉన్నారని మాజీమంత్రి దుయ్యబట్టారు. యుఎస్ఏ బే ఏరియాలో ఎన్నారై యుఎస్ఏ కోఆర్డినేటర్ జయరాం కోమటి ఆధ్వర్యాన మాజీమంత్రి దేవినేని ఉమతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. బే ఏరియాలోని ప్రవాసాంధ్రులు, తెలుగుదేశంపార్టీ సభ్యులు, అభిమానులు పెద్దసంఖ్యలో ఈ సమావేశానికి హాజరయ్యారు. ఉమా మాట్లాడుతూ మూడు రాజధానుల ఏర్పాటు అసాధ్యమని తెలిసి కూడా పాలన వికేంద్రీకరణకు కట్టుబడి ఉన్నామని ఆధారకల్పనలు, అసత్యాలను చెబుతున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మాజీ టీడీపీ మీడియా కోఆర్డినేటర్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ ఎల్వీఎస్ఆర్కే ప్రసాద్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

స్థానిక తెలుగుదేశం నాయకుడు వెంకట్ కోగంటి ఈ కార్యక్రమాన్ని సమన్వయపరిచారు. తెలుగుదేశం నాయకులు శ్రీకాంత్ దొడ్డపనేని, శశి దొప్పలపూడి ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి రైతులు అవలంభిస్తున్న ఆధునాతన విధానాలని ఆసక్తిగా తెలుసుకొన్నారు. చివరగా తెలుగుదేశం నాయకుడు భక్త బల్లా వందన సమర్పణ చేసారు. ఈ కార్యక్రమంలో చంద్ర గుంటుపల్లి, ప్రసాద్ మంగిన, భరత్ ముప్పిరాల, టీయోన్‌రెడ్డి, సుధీర్ ఉన్నం, విజయకృష్ణ గుమ్మడి, శ్రీని వల్లూరిపల్లి, సతీష్ అంబటి, సతీష్ చిలుకూరి, వెంకయ్య తిప్పి, శాస్త్రి వెనిగళ్ల, వీరు ఉప్పల, రమేష్ కొండా, కళ్యాణ్ కట్టమూరి, వెంకట్ ఆడుసుమల్లి, సుబ్బా యంత్ర, తిరుపతి రావు, బెజవాడ శ్రీను, వీర బాబు, సూర్య, సందీప్ ఇంటూరి తదితరులు పాల్గొన్నారు.





# అధైర్యపడొద్దు... అండగా ఉంటాం!

### చెన్నుపాటి గాంధీని పరామర్శించిన లోకేష్



హైదరాబాద్: వైసీపీ రౌడీమూకల దాడిలో తీవ్రంగా గాయపడిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీని హైదరాబాద్‌లో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పరామర్శించారు. కంటికి జరుగుతున్న చికిత్స గురించి ఆరా తీశారు. అన్ని విధాలా పార్టీ అండగా వుంటుందని లోకేష్ హామీ ఇచ్చారు. అధైర్యపడొద్దని త్వరగా కోలుకుంటారని ఆకాంక్షించారు. మీకుఅండగా 60లక్షల మంది కార్యకర్తలు ఉన్నారు. మీపై దాడిచేసిన వారిని వదిలే ప్రసక్తేలేదు. ఈ సంఘటనలకుపాల్పడినవారు ఎంతటివారైనా న్యాయస్థానం ముందు దోషులుగా నిలబెడతామని లోకేష్ పేర్కొన్నారు.



### నేడు కావలిలో లోకేష్ పర్యటన

అమరావతి: నెల్లూరు జిల్లా కావలి నియోజక వర్గంలో టిడిపి జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బుధవారం పర్యటించనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు కావలి నియోజకవర్గం ముసునూరు గ్రామంలో వైసిపినేతల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న దళిత యువకుడు కరుణాకర్ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శిస్తారు.

## మానవత్వానికే మాయనిమచ్చ నెల్లూరు ఘటన

**టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**

అమరావతి: ఆవు చేలో మేస్తే, దూడ గట్టున మేస్తుందా? వైసీపీ అధినేత జగన్‌రెడ్డి తల్లిని తరిమేసి, చెల్లిని గెంటేసి, బాబాయ్‌ని చంపేస్తే.. వైకాపా కార్యకర్తలు ఊరుకుంటారా అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రశ్నించారు. నెల్లూరులో బాలిక గొంతు కోసి యాసిడ్ పోసిన ఘటనపై ఆయన తీవ్రంగా స్పందిస్తూ జగన్ ఇలా ఊరుమీద పడి అన్యాం పున్యాం ఎరుగని బాలికలపై మానవత్వానికే మాయనిమచ్చలా దాడులకి తెగబడుతున్నారు. నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలంలో 14 ఏళ్ల బాలికపై వైకాపా కార్యకర్త నాగరాజు లైంగిక దాడికి యత్నించాడు. బాలిక ప్రతిఘటించడంతో నోట్లో యాసిడ్ పోసి, గొంతు కోసి పరారయ్యాడు. ఈ దారుణానికి పాల్పడిన నాగరాజు వైకాపా కార్యకర్త కావడంతో పోలీసులు ఏ కట్టుకథ అల్లుతారో? ఎంపీ గోరంట్ల మాధవ్‌ని రక్షించినట్టే రక్షిస్తారో? జగన్‌రెడ్డి సీఎం కావడంతోనే నేరస్థులు, రౌడీలు, రేపిస్టులు ఇది తమ రాజ్యమన్నట్టు చెలరేగిపోతున్నారు. వైకాపా దురాగతాలను అడ్డుకట్ట వేయకపోతే రాష్ట్రంలో ఆడపిల్లలు, మహిళలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని లోకేష్ పేర్కొన్నారు.

# జాతీయం
NATIONAL NEWS

# ప్రధాని పదవిపై ఆశలేదు

**బీహార్ సీఎం నితీష్ కుమార్**



న్యూఢిల్లీ: ప్రధాని పదవిపై తనకు ఆశలేదని జనతాదళ్ యునైటెడ్(జేడీయూ)పార్టీ అధినేత, బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ స్పష్టం చేశారు. బీజేపీతో తెగతెంపులు చేసుకుని ఆర్జేడీ, కాంగ్రెస్‌తో కలిసి బీహా ర్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన తర్వాత తొలిసారి నితీష్ కుమార్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. రెండు రోజుల పర్యటన కోసం ఇక్కడికి వచ్చిన నితీష్ ప్రతిపక్షాలను, థర్డ్ ఫ్రంట్ ను ఏకం చేసేపనిలో బిజీబిజీగా ఉన్నారు. సోమవారం కాంగ్రెస్‌నేత రాహుల్ గాంధీని కలిశారు. మంగళవారం ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, హర్యానా మాజీ ముఖ్యమంత్రి చౌదరి ఓంప్రకాష్ చౌతాలా, జనతాదళ్ (సెక్యులర్) అధినేత, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరీలను కలిశారు.

అనంతరం నితీష్, సీతారామ్ కలిసి మీడియాతో మాట్లాడారు. నితీష్‌కుమార్ తిరిగి ప్రతిపక్ష కూటమిలోకి రావడాన్ని సీతారాం ఏచూరీ స్వాగతించారు. ఆయన బీజేపీ వ్యతిరేకంగా పోరాటంలో భాగం కావాలని కోరుకోవడం దేశ రాజకీయాల్లో మంచి పరిణామమన్నారు. పార్టీలన్నీ ఏకం కావడమే మొదటి అజెండా అని, ప్రధాని అభ్యర్థిని నిర్ణయించడం కాదని చెప్పారు. సమయం వచ్చినప్పుడు ప్రధాని అభ్యర్థిని ఎంపిక చేస్తామని తెలిపారు. అప్పుడు అందరికీ తెలియజేస్తామన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపక్షాల ఉమ్మడి ప్రధాని అభ్యర్థిగా బరిలోకి దిగనున్నారన్న వార్తలను నితీష్‌కుమార్ కొట్టిపారేశారు. తాను హక్కుదారుని కాదని, ఆ కోరిక కూడా తనకు లేదని చెప్పారు.

## బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాకు
## రాష్ట్రపతి భవన్‌లో ఘనస్వాగతం

**రాష్ట్రపతి ద్రౌపది, ఉపరాష్ట్రపతి ధంఖర్, ప్రధాని మోడీలను కలిసిన హసీనా**



న్యూఢిల్లీ: బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాకు మం గళవారం రాష్ట్రపతి భవన్‌లో ఘనస్వాగతం లభిం చింది. రాష్ట్రపతి భవన్‌కు చేరుకున్న హసీనాకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వాగతం పలికారు. ప్రధాని మోదీతో ఆమె కరచాలనం చేశారు. హసీనా నాలుగు రోజుల భారత పర్యటనకు సోమవారం న్యూ ఢిల్లీ చేరుకున్నారు. జౌళి, రైల్వే శాఖ సహాయ మంత్రి దర్శనా జర్దోష్ ఆమెకు స్వాగతం పలికారు. ఆ తరు వాత ఆమె విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ తో సమావేశమయ్యారు. ద్వైపాక్షిక ప్రయోజ నాలపై చర్చించారు. ప్రముఖ పర్యాటక ప్రదేశమైన నిజా ముద్దీన్ దర్గాను ఆమె సందర్శించారు.

## ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో 40 చోట్ల ఈడీ దాడులు



న్యూఢిల్లీ: ఢిల్లీ ఎక్సైజ్ పాలసీలో అవకతవకలు జరి గాయన్న ఆరోపణలపై మనీలాండరింగ్ విచారణలో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) మంగళవా రం ఢిల్లీ, తెలంగాణ, మహారాష్ట్ర, హర్యానా, ఉత్తర ప్రదేశ్ కర్ణాటకలోని దాదాపు 40 చోట్ల సోదాలు నిర్వ హించారు. ఈ కేసులో ప్రధాన నిందితుల్లో ఒకరైన సమీర్ మహేంద్ర నివాసమైన ఢిల్లీతోపాటు లక్నో, గురుగావ్, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, ముంబైల లో అనుమానితుల ఇళ్లు, కార్యాలయాలలో ఈడీ సోదాలు నిర్వహిస్తోంది. హైదరాబాద్‌లోని ఆరు ప్రాం తాల్లో సోదాలు చేస్తున్నారు. ఈ కేసులో పాత్రధారు లుగా అరుణ్ రామ చంద్రపిళ్లైతోపాటు బోయినపల్లి అభిషేక్‌రావ్, సూదిని సృజన్‌రెడ్డి, గండ్ర ప్రేమ్ సాగర్ లకు చెందిన నివాసాలు, కార్యాలయాలపై దాడులు చేశారు. అలాగే రాబిన్ డిస్టిలర్స్ ప్రధాన కార్యాల యంపై కూడా ఈడీ దాడి చేసి సోదాలు చేస్తోంది. అయితే, ఈ కేసులో ముందు నుంచి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా ఇంట్లో మాత్రం ఎలాంటి సోదాలు చేయడ లేదని ఈడీ తెలిపింది.

# ప్రజలు వర్షంలో... మంత్రి నిద్రలో మునక

**సమీక్షా సమావేశంలో నిద్రపోయిన కర్ణాటక మంత్రి ఆ ఫొటోను ఆయుధంగా ట్విట్టర్‌లో పోస్టు చేసిన కాంగ్రెస్**

బెంగళూరు: బెంగుళూరులో కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలపై ముఖ్యమంత్రి బసవరాజు బొమ్మై మంగళవారం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మంత్రి ఆర్.అశోక నిద్రమత్తులో జోగిన ఫొటో ప్రతి పక్షం కాంగ్రెస్‌కు ఆయుధమైంది. సమీక్ష జరుగుతు న్నంత సేపు మంత్రి అశోక నిద్రమత్తులోనే ఉండిపో యారు. సీఎం అధికారులతో మాట్లాడే మాటలను ఆయన వినలేకపోయారు. మెలకువగా ఉండేందుకు ప్రయత్నించుకోవడానికి, సమావేశం దాని సమావేశాని దన్నట్లు ఆయన హాయిగా నిద్రపోయారు. సమావేశంలో నిద్రపోతున్న మంత్రి ఫొటోను కర్ణాటక కాంగ్రెస్ పార్టీ ట్విట్టర్ పోస్టు చేసింది. "రాష్ట్ర ప్రజలు వర్షాల్లో మునిగిపోతున్నారు. మంత్రి నిద్రలో మునుగుతున్నారు" అని క్యాప్షన్ కూడా పెట్టింది. ఇంకేముంది ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

వర్షాలతో బెంగళూరు అతలాకుతలం అవుతోంది. మరో నాలుగు రోజులు కర్ణాటక సహా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి బసవరాజు బొమ్మై అప్రమత్తమయ్యారు. వర్షాలపై మంత్రులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. బెంగళూరులో వరదల పరిస్థితి చక్కదిద్దేందుకు రూ.300 కోట్లు విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సీఎం బొమ్మై తెలిపారు.






## ఉత్తర కొరియా నుంచి భారీగా ఆయుధాలు కొనుగోలు చేస్తున్న రష్యా

వాషింగ్టన్: ఉక్రెయిన్‌లో నెలల తరబడి సాగుతున్న యుద్ధం కారణంగా క్షీణించిన నిల్వలను తిరిగి నింపేందుకు రష్యా... ఉత్తర కొరియా నుంచి పెద్ద మొత్తంలో మందుగుండు సామగ్రిని కొనుగోలు చేస్తోందని అమెరికా సైనిక ప్రతినిధి మంగళవారం తెలిపారు. మందుగుండు సామగ్రి కొనుగోలుకు రష్యా ఉత్తర కొరియాను సంప్రదించినట్టు మా వద్ద సంకేతాలు ఉన్నాయని పెంటగాన్ ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ పాట్ రైడర్ తెలిపారు. "ఉక్రెయిన్‌లో యుద్ధభూమిలో ఉపయోగం కోసం" కొనుగోలులో రాకెట్లు, ఫిరంగి షెల్స్ ఉంటాయని యుఎస్ అధికారి నుండి ఒక ప్రత్యేక ప్రకటన పేర్కొంది.

"ఎగుమతి నియంత్రణలు, ఆంక్షల కారణంగా రష్యా సైన్యం ఆయుధ కొరతతో బాధపడుతున్నట్లు ఈ కొనుగోళ్లు సూచిస్తోంది" అని యుఎస్ పేర్కొంది. రష్యా ఫిబ్రవరి 24న ఉక్రెయిన్‌పై దాడికి దిగిన సమయంలో వారాల్లో దేశంపై నియంత్రణ సాధించాలన్న అంచనాతో యుద్ధం ప్రారంభించింది. అయితే అంచనాలన్నీ తారుమారై సుదీర్ఘంగా యుద్ధం కొనసాగడంతో ఇరు పక్షాలు భారీ మొత్తంలో ఫిరంగి మందుగుండు సామాగ్రిని ఉపయోగించాయి.

### భూకంపం సమయంలో..

# చైనాలో లాక్ డౌన్!

**ప్రజలను ఇళ్లనుంచి బయటకు రానీయని అధికారులు • పురజనులు బయటకు రావడంతో జనం ఆగ్రహం**

హాంగ్ కాంగ్: చైనాలోని చెంగ్డూ నగరంలో సోమవారం రిక్టర్ స్కేల్‌పై 6.6 తీవ్రతతో సంభవించిన భూకంపం కారణంగా కనీసం 66 మంది మరణించారు. అయితే భూకంపం సమయంలో కోవిడ్ లాక్ డౌన్ విధించడంతో కొందరు నివాసితులను ఇళ్లనుంచి బయటకు వెళ్లకుండా నిర్బంధించిన ఫుటేజీ చైనీయుల్లో తీవ్ర ఆగ్రహావేశాలను కలిగించింది. కోవిడ్ పరిమితుల కారణంగా 21 మిలియన్ల మంది ప్రజలు నివసించే చెంగ్డు ప్రస్తుతం కఠినమైన లాక్‌డౌన్ నిబంధనలలో ఉంది. చైనాలో జీరో కోవిడ్-19 సాధించేందుకు వైరస్ కేసులు బయటపడినపుడు కమ్యూనిటీలలో లాక్‌డౌన్‌లు విధిస్తుంటారు.



కొన్ని సందర్భాల్లో కేవలం ఒక వ్యక్తి కోవిడ్‌కు పాజిటివ్‌గా గుర్తించినా సంబంధిత అపార్ట్‌మెంట్ భవనాలను "సీల్డ్ ఏరియా"గా ప్రకటిస్తారు. ఇక్కడ నివాసితులు వైరస్ కలిగి ఉన్నా, లేకపోయినా వారి ఇళ్ల వెలుపల అడుగు పెట్టడం నిషిద్ధం. చైనా టిక్‌టాక్ ప్లాట్‌ఫారమ్ డౌయిన్‌లో భాగస్వామ్యం చేయబడిన వీడియోలు, బంధించిన గేట్ల వెనుక భయాందోళనకు గురైన నివాసితులను బయటకు వదలమని అరుస్తూ ఉన్న దృశ్యాలు దర్శనమిచ్చాయి. ఒకవ్యక్తి తన అపార్ట్‌మెంట్ గేట్‌లని తెరవడానికి ప్రయత్నిస్తూ సెక్యూరిటీ గార్డుతో "త్వరగా,తలుపు తెరవండి,ఇది భూకంపం!" అని అరవగా.. గార్డు భూకంపం ఇప్పటికే ముగిసింది." అని సమాధానమిచ్చారు.

మరొక వీడియోలో"ఇంటికి తిరిగి వెళ్లండి...ఇక్కడ గుమిగూడవద్దు, ఇది కేవలం భూకంపం. మాకు ఇక్కడ సిచువాన్‌లో భూకంపాలు వచ్చినప్పుడు ఎదుర్కోవడంలో చాలా అనుభవం ఉంది." అని లౌడ్ స్పీకర్ స్పీకర్ చేస్తున్న ప్రకటనలు కన్పించాయి.

"నేను భవనం లోపల చనిపోతే బాగానే ఉంటుందని నేను భావిస్తున్నాను. కనీసం నాకు వ్యాధి సోకలేదు"అని ఒక చానల్‌లో వ్యాఖ్యాత వ్యంగ్యంగా అన్నారు. "భూకంపాలు, అగ్నిప్రమాదాలు, వరదలు, ఇతర విపత్తులు సంభవించినప్పుడు ప్రజలజీవితాలను రక్షించడానికి ప్రాధాన్యత ఇవ్వాలి"అని చెంగ్డూ హెల్త్ కమీషన్ తన అధికారిక వీబోలో పోస్ట్ చేశారు.

ఇదిలావుండగా సిచువాన్ రాజధాని చెంగ్డు ఈ వేసవిలో హీట్‌వేవ్ కారణంగా కరువుముట్టుముట్టింది. దీనికితోడు కోవిడ్ కేసులు పెరుగుదల తర్వాత గత వారం లాక్‌డౌన్‌లో మునిగిపోయింది. చైనా కోవిడ్ విధానాల ప్రకారం నగరాలు కఠినమైన లాక్‌డౌన్ విధిస్తున్నారు. కేవలం కొన్ని కేసులే నివేదించబడినప్పటికీ "సున్నా కోవిడ్"ని సాధించడానికి బీజింగ్ డ్రైవ్ పౌరుల నుండి అరుదైన ప్రజాభిప్రాయాన్ని ప్రేరేపించింది. జాన్స్ హాప్కిన్స్ విశ్వవిద్యాలయం ప్రకారం కఠినమైన నిబంధనలు విధించడం వల్లే మహమ్మారి ప్రారంభమైనప్పటి నుండి దేశం అధికారికంగా 15,000 కంటే తక్కువ మరణాలను మాత్రమే నమోదు చేయగలిగింది.

# రష్యన్ సైనికులను ఉక్రెయిన్ హ్యాకర్ల హనీ ట్రాప్!

- నకిలీ ఖాతాలతో మహిళలను ప్రయోగించిన హ్యాకర్లు
- రష్యన్ సైనిక స్థావరాల వివరాలను తమ సైన్యానికి అందచేత



కీవ్: ఉక్రెయిన్-రష్యాల యుద్ధం గత ఆరు నెలలుగా నిరంతరాయంగా కొనసాగుతోంది. యుద్ధ భూమిలో సైనికులు మాత్రమే కాకుండా డిజిటల్ ల్యాండ్ స్పేస్‌లో హ్యాకర్లు సైతం యుద్ధం చేస్తున్నారు. ఉక్రేనియన్ హ్యాకర్లు రష్యన్ సైనిక స్థావరాలు తెలుసుకునేందుకు నకిలీఖాతాలను సృష్టించి ఆకర్షణీయమైన మహిళల ఫోటోలు ప్రయోగించి రష్యన్ సైనికులను హనీ ట్రాప్ చేశారని ఫైనాన్షియల్ టైమ్స్ తెలిపింది. అలా తెలుసుకున్న వారి స్థావరాల వివరాలను ఉక్రెయిన్ ఇచ్చారని రాసింది. ఖార్కివ్‌కు చెందిన 30ఏళ్ల ఐటీ నిపుణుడు నికితా నైప్ ఫైనాన్షియల్ టైమ్స్‌తో మాట్లాడుతూ.. ఈ ఏడాది ఫిబ్రవరి 24న రష్యా దండయాత్ర ప్రారంభమైనప్పుడు తన హ్యాకింగ్ సామర్థ్యాలను తన దేశానికి మద్దతుగా ఉపయోగించాలని అనుకున్నట్లు చెప్పారు. తర్వాత మరి కొంత మంది హ్యాకర్లతో కలిసి "హ్యాక్ యువర్ మామ్" అనే సంస్థను ప్రారంభించారని, ప్రస్తుతందేశం నలుమూలల నుండి దాదాపు 30 మంది హ్యాకర్లు ఆసంస్థలో పనిచేస్తున్నట్లు టైమ్స్ పేర్కొంది.

టెలిగ్రామ్‌తో సహా పలు సోషల్ మీడియా నెట్‌వర్క్‌లలో నకిలీ ఖాతాలు సృష్టించి, ఆకర్షణీయమైన అమ్మాయిల్లా నటిస్తూ గతనెలలో మెలిటోపోల్‌లోని రష్యన్ సైనిక స్థావరాలు తెలుసుకున్నట్లు నైప్ పేర్కొన్నారు. దక్షిణ ఉక్రెయిన్‌లో స్వాధీనంచేసుకున్న మెలిటోపోల్ నగరంకు సమీపంలోని రష్యన్ సైనిక స్థావరం నుంచి సైనికుల ఫోటోలు సేకరించగలిగినట్లు చెప్పారు. ఉక్రెయిన్‌పై మాస్కో దాడికి ముందు ఇంత పెద్ద ఎత్తున సైబర్ హ్యాకింగ్ గతంలో ఎన్నడూ జరగలేదు. అనేక ప్రభుత్వ ప్రాయోజిత బృందాలు తమప్రత్యర్థులపై దృష్టి కేంద్రీకరించడానికి హ్యాకర్లను, సైబర్ నేరగాళ్ల గ్రూపులను ఉపయోగించారు. రష్యన్ వ్యాపారాలు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉక్రేనియన్ హ్యాకర్ల బృందాలతో ప్రపంచవ్యాప్తంగా ఆన్‌లైన్‌లో దాడి చేశాయి. ఉక్రేనియన్ హ్యాకర్ నైప్ చెప్పిన విషయాలపై ఫైనాన్షియల్ టైమ్స్ ప్రతినిధులు... అతనితో పాటు పనిచేసిన ఇతర హ్యాకర్లతో మాట్లాడటం పరిశీలించిన తర్వాత నైప్ చెప్పిన కొన్ని హ్యాక్స్, ఫోటోగ్రాఫ్‌లు, వీడియోలు, లాగ్ రికార్డులు వాస్తవమేనని టైమ్స్ ధృవీకరించింది.

# జగన్‌రెడ్డి పాలనలో పేట్రేగిపోతున్న ఉన్మాదులు

- నెల్లూరు జిల్లాలో చిన్నారి గొంతు కోయడం ఉన్మాద చర్యలకు పరాకాష్ట
- ప్రతి రోజూ రాష్ట్రంలో 49 అఘాయిత్యాలు
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చెంగల్రాయుడు



జగన్ పాలనలో రోజుకు 49 అఘాయిత్యాలు

అమరావతి: జగన్‌రెడ్డి పాలనలో తప్పు చేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలపై చర్యలు తీసుకోకపోవడంతో వారిని ఆదర్శంగా తీసుకుని ఉన్మాదులు రెచ్చిపోతున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చెంగల్రాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లాలో గిరిజన చిన్నారిపై యాసిడ్ పోసి, గొంతు కోయడమే ఇందుకు నిదర్శనమన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... నెల్లూరు ప్రాంతంలోనే దాదాపు 9 మంది మహిళలపై అత్యాచారం జరిగినట్లు వెలుగులోకి వచ్చింది. దాడికి గురైన విద్యార్థినికి సరైన వైద్య సదుపాయం ప్రభుత్వం కల్పించలేదు. విద్యార్థులకి మేనమామ అని చెప్పుకొనే జగన్ రెడ్డి అదే జిల్లాలో ఉంటూ కనీసం బాధితురాలిని పరామర్శించలేదు. న్యూడ్ వీడియో కాల్ మాట్లాడిన ఎంపీ గోరంట్ల మాధవ్, అరగంట రమ్మన్న అవంతి శ్రీనివాస్, గంట రమ్మన్న అంబటి రాంబాబు వంటి వారిపై చర్యలు తీసుకోకుండా జగన్ రెడ్డి వెనకేసుకొచ్చారు. జగన్ రెడ్డి సొంత బాబాయి వివేకానందరెడ్డిని గొడ్డలితో నరికి చంపితే, గుండెపోటుతో చనిపోయినట్లు చిత్రీకరించి విజయసాయి రెడ్డి సాక్షి పత్రికలో ప్రచారం చేసుకున్నారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న జగన్ రెడ్డి ముద్దాయిలను పట్టుకుని శిక్షించలేదు.

జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత రోజుకి సగటున 49మంది మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయి. నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో నివేదిక ప్రకారం మన రాష్ట్రం నేరాలు, మహిళలపై జరిగే అఘాయిత్యాలలో దేశంలోనే 8వ స్థానంలో ఉంది. 2021లో మహిళలపై 17,752 నేర ఘటనలు జరిగాయి. అంటే రాష్ట్రంలో రోజుకు సగటున ఆడబిడ్డలపై 49 అఘాయిత్య ఘటనలు జరుగుతున్నాయి. అరచకాలు పెరగడానికి మూల కారణం మద్యం. మద్యాన్ని నిషేధిస్తానని ఇచ్చిన హామీని విస్మరించకపోగా వైసీపీ నాయకులు గంజాయి, మత్తు పదార్థాల వ్యాపారాలు చేస్తూ యువత భవిష్యత్తుని నాశనంచేస్తున్నారు. టీడీపీ ఇచ్చిన నివేదిక ప్రకారం మహిళలపై నేరాలు 2018లో 13,225 జరగగా, 2021లో 17,736 అంటే 34శాతం పెరిగాయి.ఎస్సీ, ఎస్టీలపై 13.05 శాతం, భౌతికదాడులు 46.45శాతం, హింసలు 28.03 శాతం, వేధింపులు 41శాతం, పోక్సో కేసులు 79.38 శాతం పెరిగాయి. ఈ నివేదికలోని అంశాలను పరిశీలించి జగన్‌రెడ్డి ఉన్మాదపాలన గురించి తెలుసుకోండి.

**టీడీపీ చెప్పిన 24 గంటల్లోనే సామూహిక అత్యాచారం**

రాష్ట్రంలో మహిళలపై నేరాలను అదుపులోకి తెల్చామని టీడీపీ ప్రకటించిన 24 గంటల్లోనే తిరుపతి జిల్లా కేవీబీ పురంలో చిన్నారిపై సామూహిక అత్యాచారం జరిగింది. ఇంతటి దారుణానికి ఒడిగట్టిన మృగాళ్లపై పోలీసులు ఏం చర్యలు తీసుకున్నారు? ముఖ్యమంత్రి ఇంటికి కూతవేటు దూరం సీతానగరంలో నది ఒడ్డున కాబోయే భర్త సమక్షంలోనే యువతిపై అత్యాచారం చేసిన వెంకటరెడ్డి మీద, నెల్లూరు జిల్లాలో విదేశీ వనితపై అత్యాచారయత్నం చేసిన వైసీపీ కార్యకర్తలపై నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

ముఖ్యమంత్రి నెల్లూరు జిల్లాకి వస్తున్నందున నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ అరెస్ట్ వెనుక రాజకీయ కోణం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నెల్లూరులోని బాధిత చిన్నారిని జగన్‌రెడ్డి పరామర్శించాలి. ఆ బాలికను కాపాడటానికి తగిన చర్యలు తీసుకుని, న్యాయం జరిగే విధంగా వ్యవహరించాలి. గిరిజనులలో అక్షరాస్యత తక్కువ. ఇప్పుడిప్పుడే మహిళలు తమ పిల్లలని చదువుకోవడానికి బయటికి పంపుతున్న పరిస్థితుల్లో ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని చెంగల్రాయుడు డిమాండ్ చేశారు.

## మహిళలపై పెరిగిన అఘాయిత్యాలు

నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో నివేదిక ప్రకారం అత్యాచారాలు 8.95 శాతం, లైంగిక వేధింపులు 13.18 శాతం, మహిళలపై దాడులు 6.52 శాతం పెరిగింది. మొత్తం మహిళలపై క్రైమ్ 3.8 శాతం పెరిగింది. పోలీస్ వ్యవస్థని పటిష్టం చేశాం, గ్రామ సచివాలయంలో మహిళా పోలీసులని అందుబాటులో ఉంచుతున్నాం, ఎక్కడా మహిళలపై అఘాయిత్యాలు జరగవని జగన్‌రెడ్డి పదేపదే చెప్పుకుంటున్నాడు. ఆయన మాటలకు రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలకు, నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో ఇచ్చిన నివేదికకు ఎక్కడా పొంతన లేదు. జగన్‌రెడ్డి అనేక కేసులని తప్పు దారి పట్టించి నిందితులని కాపాడటంతో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం అవుతున్నాయి.

# క్రోసూరులో షాపుకు తాళం వేసిన అధికారులు

**ఆందోళనకు దిగిన టీడీపీ శ్రేణులు • ఇది ఉన్మాద చర్యన్న దూండీ రాకేష్**

పల్నాడు జిల్లా: క్రోసూరులో తన షాపు ఎదురుగా రోడ్డుపై సామాన్లు పెట్టి వ్యాపారం చేస్తున్నాడని ఓ వ్యాపారి షాపునకు గ్రామకార్యదర్శి తాళం వేయడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు మంగళవారం ఆందోళనకు దిగాయి. విషయం తెలుసుకున్న టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దూండీ రాకేష్ హుటాహుటిన క్రోసూరు చేరుకొని శ్రేణులతో కలిసి రోడ్డుపై బైఠాయించారు. రోడ్డుమార్జిన్ కు ఆరుఅడుగుల లోపు ఉన్న కొట్టు ఉందని పూర్ణ అనే వ్యాపారి షాపునకు గ్రామ కార్యదర్శి తాళం వేశారు. కేవలం కక్షసాధింపు కోసమే ఇటువంటి ఉన్మాద చర్యలకు దిగుతున్నారని టీడీపీ వాణిజ్యవిభాగం రాష్ట్ర అధ్యక్షుడు దూండీ రాకేష్ ఆగ్రహం వ్యక్తంచేశారు. బాధితుడు పూర్ణను పరామర్శించిన రాకేష్ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆందోళనలో పాల్గొన్న కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



# టీచర్స్ డే సందర్భంగా అంగన్వాడీ టీచర్లకు సన్మానం

విజయవాడ: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తెలుగునాడు అంగన్వాడీ, డ్వాక్రా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత పలువురు అంగన్వాడీ టీచర్లను ఘనంగా సన్మానించారు. వృత్తిలో భాగంగా చిన్నారులకు విద్యాబుద్ధులు చెప్పడంతో పాటు వారి మానసిక వికాసానికి అంగన్వాడీ టీచర్లు పాటుపడతారన్నారు. క్షేత్రస్థాయిలో అంగన్వాడీ టీచర్ల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. టీచర్స్ డేను పురస్కరించుకుని వారిని సత్కరించడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని సునీత అన్నారు.



# సంక్షేమం పేరుతో జగన్‌రెడ్డి దోపిడీ

**● బడేటి చంటి ఆధ్వర్యంలో ప్రజా చైతన్య పాదయాత్ర**



ఏలూరు: సంక్షేమం ముసుగులో వైసీపీ ప్రభుత్వం ఆర్భాటం చేయడం తప్ప జనానికి చేసిందేమీ లేదని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బడేటి చంటి మండిపడ్డారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు గత 31వ రోజులుగా ప్రజా చైతన్యం పేరుతో పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 32వ రోజు స్థానిక 41 డివిజన్ పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించటంతో పాటు ప్రభుత్వ తీరును ఎండగట్టేలా రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బటన్ నొక్కడం, ఫోటో దిగడం, టీడీపీని ఆడిపోసుకోవటం తప్ప జగన్‌కు తెలిసిందేమి లేదన్నారు. జగన్‌కు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయటం చేతగాక, నిత్యం ప్రతిపక్షంపై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. నాడు టీడీపీ హయాంలో చేపట్టిన అమరావతి, పోలవరం ప్రాజెక్టులను జగన్‌రెడ్డి పూర్తిగా గాలికొదిలేశాడని అన్నారు. జగన్ తన అనుభవరాహిత్యంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నాడని, వచ్చే ఎన్నికల్లో వైసీపీ బుద్ధి చెప్పాలని బడేటి చంటి కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ చోదేటి బాలాజీ, డివిజన్ ఇన్‌ఛార్జ్ బాగాని సంతోషకుమార్, మాజీ కార్పొరేటర్ ఉప్పల్లి రామ్‌లక్ష్మణ్, అల్లం ఉమా, దత్తిరాము, మువ్వ శంకర్, పేరెడ్డి శివశంకర్, కుమార్, సాయి, నరసింగి మహేష్, ముప్పిడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహానాడు నిర్వహణ స్థలాన్ని పరిశీలించిన టీడీపీ నేతలు

**● ఈనెల 14 నుంచి మూడు రోజుల పాటు నెల్లూరులో చంద్రబాబు పర్యటన**



నెల్లూరు: నెల్లూరు జిల్లాలో ఈ నెల 14,15,16 తేదీల్లో నిర్వహించే టీడీపీ అధినేత పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా టీడీపీ నేతలు తీర్మానించారు. కోవూరు నియోజకవర్గం, కొడవలూరు మండలం, రేగడిచిలక గ్రామంలోని స్థలాన్ని వారు పరిశీలించారు. జిల్లాలో మూడు రోజుల పాటు అధినేత పర్యటిస్తారని, నియోజకవర్గాల సమీక్షా సమావేశంతో పాటు, మహానాడు, బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి అబ్దుల్ అజీజ్, కోవూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యం

**● కిలారు సత్యనారాయణ మండిపాటు**




కామవరపుకోట: రాష్ట్రంలో సర్పంచులు ఎన్నికై ఏడాది గడుస్తున్నా గ్రామ ప్రజలకు రోడ్లు, డ్రైన్లు, లైటింగ్ వంటి కనీస సౌకర్యాలు కల్పించలేని స్థితిలో సర్పంచులు ఉన్నారని, గ్రామపంచాయతీలకు కేటాయించిన నిధుల్ని ప్రభుత్వం దారి మళ్లించి సొంత పథకాలకు వినియోగించడం దారుణమని కామవరపుకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిలారు సత్యనారాయణ అన్నారు. 14వ ఆర్థిక సంఘం కేటాయించిన 386 కోట్లు, 15వ ఆర్థిక సంఘం పది రోజుల క్రితం 569 కోట్లు ప్రభుత్వ ఖాతాల్లో జమ చేసిన నిధుల్ని సర్పంచ్‌ల ఖాతాలకు వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. కరెంట్ బిల్లుల బకాయిల పేరు చెప్పి నిధులను రాష్ట్ర ప్రభుత్వం దిగ మింగే కుట్ర పన్నుతోందని అన్నారు. ఇప్పటికే 7660 కోట్ల రూపాయల నిధుల్ని రాష్ట్ర ప్రభుత్వం మింగేసింది అని వాటితో పాటు 386 కోట్లు మరియు 569 కోట్లు కలిపితే మొత్తం 8700 కోట్ల రూపాయలు పక్కదారి పట్టించడం దారుణమన్నారు. సర్పంచ్‌ల ఖాతాల నుండి లాక్కున్న సొమ్మును వెంటనే తిరిగి చెల్లించాలని కిలారు సత్యనారాయణ డిమాండ్ చేశారు.

# గుక్కెడు నీళ్ళ కోసం బండెడు కష్టాలు

**● తుప్పు పట్టిన వాటర్ పైప్ లైన్‌ను తక్షణమే మార్చాలి : వర్మ**



పిఠాపురం: పిఠాపురం పట్టణంలో ప్రధాన సమస్యగా మారిన త్రాగునీరు నీటి ఎద్దడిని నివారించాలని మున్సిపల్ కమిషనర్‌కు రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ వినతిపత్రం అందజేశారు. మంగళవారం పిఠాపురం మున్సిపల్ కార్యాలయం ఎదుట పట్టణ ప్రజలకు త్రాగు నీరు సరఫరా చేయాలని ప్లకార్డులతో ధర్నా నిర్వహించారు. అనంతరం కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ... పిఠాపురం టౌన్‌లోని 10 వార్డులకు త్రాగునీరు ప్రధాన సమస్యగా మారిందని, మిగిలిన వార్డుల్లో మురికి నీరు వస్తుందన్నారు. ప్రస్తుతం పిఠాపురం పట్టణంలో ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులతో ప్రాణాలు కోల్పోయే పరిస్థితి నెలకొందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మంచినీటికి సంబంధించి సుమారు 60లక్షల నిధులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజల ఆరోగ్యంతో అధికారులు, ప్రభుత్వం ఆటాడుతున్నారని. తక్షణమే తుప్పు పట్టిన వాటర్ పైప్ లైన్‌ను మార్చి, ప్రజలకు కలుషితం లేని త్రాగునీరు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డెం భాస్కరరావు, పిల్లి చిన్న, కొండేపూడి సూర్య ప్రకాష్, నల్లా శ్రీను, కౌన్సిలర్ పంపనబోయిన అన్నపూర్ణ, అల్లవరపు నగేష్, కోళ్ళ బంగారుబాబు, రాయుడు శ్రీను మరియు నాయకులు కోరుప్రోలు శ్రీను, దోమ సత్యనారాయణ, అందుగుల సత్తిబాబు, రాయవరపు తిరుమలరావు, రావుల రవి, వేదం సురేష్, మరాలి ప్రకాష్, రావుల రమేష్, మట్టా గణేష్, కర్నాసుల రాజా, ఖలిపా, వందిగం వెంకటరత్నం, బుచ్చిరెడ్డి పోసబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఉత్సవ విగ్రహాల్లా మారిన సర్పంచ్‌లు

## ● కమలాపురంలో టీడీపీ శ్రేణుల బాదుడే బాదుడు



కమలాపురం: రాష్ట్రంలో సర్పంచులు ఉత్సవ విగ్రహాల్లా మారిపోయారని, గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఇన్నార్టి పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు కమలాపురం మండలం ఎల్లారెడ్డిపల్లె పంచాయతీలోని అప్పారావుపల్లె, ఎల్లారెడ్డిపల్లె, చెన్నారెడ్డిపల్లె, దాదిరెడ్డిపల్లె గ్రామాలలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ప్రజా వ్యతిరేక పాలనపై ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. పంచాయతీల్లో కనీస అవసరాలు తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, గ్రామాలలో రోడ్లు సరిగా లేక అనేక ఇబ్బందులకు గురౌతున్నారని అన్నారు. చిన్నపాటి వర్షం వస్తే దాలు వల్లెల్లోని వీధులన్నీ మురికి కాలవ లాగా మారి దోమలకు నిలయంగా మారి గ్రామాల్లో విష జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులను విడుదల చేసి పంచాయతీల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు అంకిరెడ్డి, దివాకర్ రెడ్డి, కంకర సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ రాఘవరెడ్డి, సైని పుల్లారెడ్డి, ఐంపాల నరసింహారెడ్డి, విఠలా పురం రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్ గండి సుబ్బారాయుడు రావు నాయకులు మల్లేష్ రాయల్, ప్రసాద్ రెడ్డి, అప్పారావు పల్లి రామసుబ్బారెడ్డి, చిన్న చెప్పలి రామ్మోహన్‌రెడ్డి, గండి నారాయణ యాదవ్, గుజ్జల నారాయణ యాదవ్, నాగిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, ప్రవీణ్, రవిశంకర్, బాలా ఫక్రుద్దీన్, వరంధామ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రామునిరెడ్డి, వీరాంజనేయులు, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు హుస్సేన్ ఖాన్, దినేష్ రెడ్డి, నామాల రఘు, శేషాద్రి, ఆర్ అండ్ బి రమణ, కిషోర్ ఐటీడీపీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ ఐడీకి ఆధార్ అనుసంధానానికి వాలంటీర్లని ఉపయోగించుకోవద్దు : శావల దేవదత్



తిరువూరు: ఓటర్ ఐడీకి ఆధార్ అనుసంధానం కొరకు సచివాలయ వాలంటీర్లని ఉపయోగించుకోవద్దని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల అధికారి ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఆ ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ విస్సన్నపేట మండలంలోని అన్ని గ్రామాలలో వాలంటీర్లను ఇంటింటికి పంపి ఆధార్ కార్డులను సేకరిస్తున్నారని స్థానిక డిప్యూటీ తాహశీల్దార్‌కు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్ ఫిర్యాదు చేశారు. ఓటర్ ఐడీకి ఆధార్ అనుసంధానం కొరకు వాలంటీర్లని ఎట్టి పరిస్థితుల్లో ఉపయోగించుకోవద్దు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్సన్నపేట మండల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కనీవినీ ఎరుగని రీతిలో జనంపై బాదుడు : ధూళిపాళ్ళ నరేంద్ర



పొన్నూరు: రాష్ట్రంలో కనీవినీ ఎరుగని పన్నులతో, పెరిగిన నిత్యావసరాల ధరలతో పేద కుటుంబాలపై మోయలేని భారాలు మోపుతున్న జగన్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా పొన్నూరు మండలం మాచవరం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బత్తుల బ్రహ్మయ్య ఆధ్వర్యంలో చేపట్టిన "జగన్ మోహన్ రెడ్డి బాదుడే బాదుడు" కార్యక్రమములో టీడీపీ సీనియర్ నేత ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పాల్గొన్నారు. ఇంటింటికి ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ కరపత్రాలు పంపిణీ చేస్తూ వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలను సామాన్య ప్రజల మీద జగన్‌రెడ్డి మోపుతున్న ఆర్థిక భారాన్ని గమనించాలని ఒక్క ఛాన్స్ ఇచ్చి మోసపోయిన ప్రజలు మళ్ళీ రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పొన్నూరు టీడీపీ పరిశీలకులు పెందుర్తి శ్రీనివాస్, గుంటూరు పార్లమెంట్ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, పొన్నూరు మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబురావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ అస్మార్ ఖాన్, మొవ్వర్తి స్టాలిన్, మాదాల వెంకటేశ్వరరావు, చలమశెట్టి సీతారామయ్య, తెలుగు మహిళ అధ్యక్షురాలు బుర్రా వెంకట శివమ్మ, మాచవరం గ్రామ నాయకులు వాలు పుల్లయ్య, అమీర్, ఉప్పరిపిల్లా కుమార్ స్వామి, అక్బర్ సాహెబ్, నిమ్మకూరి ఉమామహేశ్వరరావు, గిర దానియేలు, వాలు వెంకటేష్, పమిడి వెంకటేశ్వర్లు అనుబంధ సంఘాల నాయకులు, మాజీ సర్పంచ్లు, వార్డు మెంబర్లు, గ్రామ కమిటీ సభ్యులు, మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

# ప్రజారంజక పాలన చంద్రబాబుతోనే సాధ్యం

## ● రెడ్డి సుబ్రహ్మణ్యం



రామచంద్రపురం: ప్రజా రంజక పరిపాలన చంద్రబాబునాయుడితోనే సాధ్యమని, రామచంద్రపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం వ్యాఖ్యానించారు. మంగళవారం మధ్యాహ్నం రామచంద్రపురం నియోజకవర్గ క్లస్టర్, యూనిట్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ... నియోజకవర్గంలో పదిమంది క్లస్టర్ ఇన్‌ఛార్జీలను, ఇప్పటికే నలభై ఏడు మంది యూనిట్ ఇన్‌ఛార్జీలను, రెండు వందల ముప్పై తొమ్మిది బూత్ కమిటీ కన్వీనర్లను నియమించడం జరిగిందని త్వరలో సెక్షన్ ఇన్‌ఛార్జీలను నియమించనున్నట్లు తెలిపారు. వీరంతా ఓటర్ లిస్ట్ సర్వే చేసి నకిలీ ఓట్లను గుర్తించాలన్నారు. జగన్‌రెడ్డి పాలన పట్ల ప్రజలు విసిగిపోయారని, ప్రజా రంజక పాలన కోసం చంద్రబాబు నాయుడిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కాజులూరు మండలానికి చెందిన రాయుడు లీలా శంకర్‌ను సన్మానించారు.

# 2024లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : పాశిం సునీల్



గూడూరు: 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ శ్రేణులకు సూచించారు. మంగళవారం గూడూరు నియోజకవర్గం కోట మండలం క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లతో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. జగన్‌రెడ్డి ప్రజా వ్యతిరేక పాలనపై నిత్యం ప్రజల్లో చర్చ జరగాలని, టీడీపీ సంక్షేమ పాలనకు, జగన్ రెడ్డి అరాచక పాలనకు మధ్య ఉన్న తేడాను ప్రజలకు వివరించాలన్నారు. నియోజకవర్గంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రధానంగా ఈ కార్యక్రమంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో మద్దాలి పురుషోత్తమ రెడ్డి, పాదర్తి కోటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను మోసం చేసిన ఘనత జగన్‌రెడ్డిది



ఒంగోలు: జగన్‌రెడ్డి అధికారంలోకి రావడం కోసం అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయమని అడిగితే కేసులు పెట్టడం దారుణమని తెలుగుయువత ఉపాధ్యక్షుడు జహంగీర్ భాష మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ప్రతి ఏటా 2 లక్షల 30 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్న జగన్‌రెడ్డి హామీ మేరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ పేరిట క్యాలెండర్ పేరిట దగా చేసిన ఘనత ఒక వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఇప్పటికైనా సీఎం జగన్ యువత భవిష్యత్తు కోసం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లేనిపక్షంలో రాబోయే ఎన్నికలలో యువత ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి మనోజ్, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి నాల్ తాటి దానం, బాలాజీ, జిలాని, మోషె తదితరులు పాల్గొన్నారు

# బాదుడే-బాదుడును అడ్డుకున్న వైసీపీ నేతలు

● నరసరావుపేట వరవకట్టలో ఉద్రిక్తత



నరసరావుపేట : పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గం వరవకట్టలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన బాదుడే బాదుడు కార్యక్రమాన్ని వైసీపీ శ్రేణులు అడ్డుకున్నారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబును, టీడీపీ నేతలను వైసీపీ నేతలు అడ్డుకున్నారు. దాంతో టీడీపీ వారిని పోలీసులు వరవకట్ట లోపలికి అనుమతించలేదు. ముందస్తు పథకం ప్రకారం వరవకట్టలో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. చీకటిలో టీడీపీ నేతలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. టీడీపీ నేతలు వారిని ప్రతిఘటించారు. దాంతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. స్థానికులతో కలసి అరవింద బాబు ఒక్కరే వరవకట్టలో పర్యటించారు.

# గిరిజనుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన వైసిపి ప్రభుత్వం



బాపట్ల: గిరిజను సంక్షేమాన్ని జగన్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసిందని, బాపట్ల పార్లమెంటు ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుమలశెట్టి శ్రీను వ్యాఖ్యానించారు. రేపల్లె నియోజకవర్గం పర్యటనలో భాగంగా రేపల్లె మండలంలోని బొబ్బర్లంక, నైతేపల్లి, పోతుమెరక గ్రామాలలోని గిరిజన కాలనీలను పర్యటించిన ఆయన... జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు దాటిన గిరిజన సంక్షేమం, అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు, గిరిజనుల మహిళల కోసం అధికారంలోకి రావడానికి వైఎస్ఆర్ పెళ్ళికానుక కింద లక్ష రూపాయలు అందిస్తామని హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి... తీరా అధికారంలోకి వచ్చాక మొండిచెయ్యి చూపించారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో పక్కా గృహ నిర్మాణానికి గిరిజనుల కోసం అదనపు సహాయం అందించడం జరిగిందని, జగన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం 1.80లక్షలు మాత్రమే ఇచ్చి అదనపు సహాయాన్ని నిలుపుదల చేయటం గిరిజనులకు తీరని అన్యాయం చేశారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో గిరిజన మత్స్యకారుల కోసం వలలు, పడవలు, టాటా మోటార్స్ వెహికల్ ఇచ్చి అన్ని విధాలుగా ఆదుకుందని, నేడు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మత్స్యకారుల సంక్షేమాన్ని పూర్తి విస్మరించిందన్నారు. గిరిజనుల సంక్షేమాన్ని పట్టించుకోక పాగ రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ప్రజల ప్రాణాలు తీస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు అధికార ప్రతినిధి కోమరగిరి నాగేశ్వరరావు, గ్రామ నాయకులు వెంకటేశ్వరరావు, వెంకట సుబ్బమ్మ, నియోజకవర్గం ఎస్టీసెల్ వైస్ ప్రెసిడెంట్ ఉప్పు సుబ్రమణ్యం, కార్యదర్శి పన్నా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీని గెలిపించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : చినరాజప్ప




పెద్దాపురం: వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే నిమ్మకాలయ చినరాజప్ప శ్రేణులకు సూచించారు. సామర్లకోట రూరల్ మండలం జి.మేడపాడు గ్రామం నందు సామర్లకోట మండల క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లతో ఆయన సమావేశం నిర్వహించారు. బూత్ స్థాయి రక్షసర్లు, బూత్ కో-ఆర్డినేటర్లతో కలసి ఓట్ల డాటా వెరిఫికేషన్ త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఓటర్‌తో ఆధార్ అనుసంధాన కార్యక్రమాన్ని గ్రామాల్లో పార్టీ శ్రేణులు దగ్గరుండి చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంటరీ తెలుగు రైతు అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాసాచార్యులు, సామర్లకోట మండల పార్టీ అధ్యక్షులు రోటకూర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్‌ను అడ్డుకోవడం తగదు : జ్యోతుల నెహ్రూ



కాకినాడ: సామాన్యుడి ఆకలి తీర్చేందుకు ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్లను ప్రభుత్వం కొనసాగించకపోగా బాధ్యత కలిగిన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేస్తుంటే అడ్డుకోవడం తగదని జ్యోతుల నెహ్రూ అన్నారు. రాష్ట్రంలో టీడీపీ అన్నా క్యాంటీన్లపై వైసిపి చేస్తున్న దాడులకు నిరసనగా గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఒక్కరోజు అన్నా క్యాంటీన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ హాజరై పేదలకు భోజనం వడ్డించారు. నియంతృత్వ పోకడలతో పరిపాలన చేస్తున్న ఈ ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన తర్వాత పేదవాడి పొట్టకొట్టి కూడు లాక్కుని అన్నా క్యాంటీన్లు పూర్తిగా మూసి వేయడం చాలా అన్యాయం అన్నారు. పక్క రాష్ట్రాల్లో గత ప్రభుత్వంలో అమలు చేసిన క్యాంటీన్ కొనసాగించడం ముఖ్యమంత్రి చూడటం లేదా? అని ప్రశ్నించారు. ప్రతిపక్షం అన్నా క్యాంటీన్లు నిర్వహించడానికి సిద్ధపడితే వాటిని కూల్చివేయడం వారి మీద దాడులు చేయడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బు కో ద్దు లక్ష్మయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, గండేపల్లి మండల టీడీపీ అధ్యక్షులు పోతుల మోహనరావు, కాకినాడ జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ, జగ్గంపేట గోకవరం మండలాల టీడీపీ అధ్యక్షులు మారిశెట్టి భద్రం, మంగ రౌతు రామకృష్ణ, బొల్లం రెడ్డి రామకృష్ణ, వనుమర్తి కృష్ణ, కొత్త కొండబాబు, యర్రంశెట్టి బాబ్జి, పాలకుర్తి ఆదినారాయణ, పారం రెడ్డి మురళీకృష్ణ, వెలమాటి బాజీ, ఉంగరాల గణేష్ ఎస్ బాబు, పోసిన ప్రసాద్, పిల్ల వెంకటరావు, సలుమూరాజా వెంపాటి రాజా తదితరులు పాల్గొన్నారు.

# 2024లో తెలుగుదేశం వేవ్ దిశగా వెళుతున్న ఆంధ్రప్రదేశ్




| | TDP | YSRCP | Janasena |
|---|---|---|---|
| 2022 September | 44.5% | 43.0% | 9.0% |
| Atma sakshi | 95 | 75 | 5 |